# సంసారం గుట్టు వ్యాధి రట్టు!

— డాక్టర్ భానుమతీ రామకృష్ణ



ఆ రోజు వైకుంఠ ఏకాదశి! మా అత్తగారు ఉపవాసం వుండి రాత్రికి ఉప్పిండి, పాలూ, పండ్లూ తింటారు. పెద్దతనము పూర్తిగా ఉపవాసం వుండవద్దని డాక్టర్ చెప్పాడు! ప్రొద్దుటే స్నానం, పూజ ముగించుకుని "అట్లా పార్థసారథిగుడికి వెళ్ళొస్తానే చిన్న కార్లో!" అన్నారు మా అత్తగారు. "వెళ్ళిరండి నాకు షూటింగ్ వుంది వెళ్ళాలి" అన్నాను. "నువ్వూ వస్తే బాగుంటుందిగా! ఒక్కరోజు షూటింగ్‌కు వెళ్ళకపోతే ఏం కొంపమునుగుతుందీ! అన్నారు మా అత్తగారు. నాకు నవ్వొచ్చింది! "అది మన పిక్చెరు షూటింగే అన్నాను. "అయితే వెళ్ళిరా ఈ పూటకి నేను వెళ్ళి ప్రసాదం తెస్తాలే పొంగలి, పులిహోర అబ్బాయికి, మనవడికీ, నీకూ" అంటూ హడావిడిగా కొబ్బరి కాయలూ, కర్పూరం గట్రా తీసుకుని పూలమాలలు కోవెల దగ్గర వుంటాయిలే అంటూ వెళ్ళి కార్లో కూర్చున్నారు మా అత్తగారు.

నేను మేకప్ వేసుకోడానికి మా స్టూడియో వేపు వెళ్ళాను! లంచ్ బ్రేక్‌లో యింటికొస్తూనే మా అత్తగారు "ఏమిటే! నీ స్నేహితురాలు పంకజానికి కండ్లు పైకెక్కాయా! గుళ్ళో నా పక్కనే నిలబడ్డది! నన్ను గుర్తుపట్టనట్లు నేనెవరో అన్నట్టు నన్ను చూసి ముఖం తిప్పకుంది! – పలకరించనే లేదు.

"పోనీ మీరు పలకరించక పోయారా! అన్నాను నవ్వాపుకుంటూ – "నేనెందుకు పలుకరించాలి! నాకేం కర్మ! పెద్దదాన్ని నన్ను చూసి నన్నెరగనట్లు ముఖం తిప్పకున్న దాన్ని నేనెందుకు పలకరించాలీంట! నేనూ ముఖం తిప్పకున్నాను! దేవుడిదర్శనం చేసుకుని తిరిగి వచ్చేప్పుడు పక్కనే వస్తున్న నన్ను పలకరిస్తుందనుకున్నా! 'స్టయిల్'గా గుంపులో నడుస్తూ గుడివాకిటి దగ్గర ఏం తట్టుకుందో పడబోయింది! పక్కనున్నావిడ పట్టుకోకపోతే బోర్లా పడివుండేది! ఎంత గర్వం! అని మా అత్తగారు చెప్తూంటే నాకు నవ్వాగలేదు" అయ్యో అత్తా పంకజం మిమ్మల్ని పలకరించింది గర్వం వల్ల కాదు. దానికి కండ్లు సరిగ్గా కనిపించకను! కంటి చూపు బాగా దెబ్బతిన్నది! పంకజానికి షుగర్ జాస్తిగా వున్నందువల్ల పక్కనున్న వాళ్ళు కూడా మసగ్గా కనిపిస్తారు. "అవునండీ, మొదటే జాగ్రత్తపడితే ఆ పంకజంగారి కండ్లు ఇలా పాడయి వుండేవి కావు! దానికి తోడు ఆవిడ ఒంట్లో షుగర్ ఫ్యాక్టరీయే వుందిట! చూపు పూర్తిగా పోయే ప్రమాదం కూడా వుందిట! 'షుగర్ కంట్రోల్' చేసుకుని ఆపరేషన్ చేయించుకుని కళ్ళద్దాలు వేసుకోమంటే అబ్బే వద్దండీ! మునలిదానిలా కనిపిస్తాను! ఫర్వాలేదు లెండి నేను మేనేజ్ చేస్తాను దయచేసి నా కండ్లు బాగాలేవని ఎవరికీ చెప్పద్దండీ! అన్నదట మా వారితో! అంటూ అప్పుడే మా యింటికొచ్చిన డాక్టర్ రవిశంకర్ భార్య సరళ చెప్తుంటే మా అత్తగారు ఆశ్చర్యంతో దవడలు నొక్కుకుంటూ "ఆసి దీని మునల్తనం దొంగ ల్దోలా! అదా సంగతి! దీనికిదేం రోగమే! దీని 'షోకు' మండా! సంసారం గుట్టూ, వ్యాధి రట్టూ అన్నారు పెద్దలు! మొగుణ్ణి ఎట్లాగూ వదిలేసింది! కంటి చూపు కూడా వదిలేస్తే దీనిగతేమిటేంట! నేను యిందాక గుళ్ళో చూసినట్లుగా ఎక్కడన్నా కండ్లు కనిపించక బోర్లా పడ్డదంటే వున్న పళ్ళూ వూడి అసలు రంగు బయట పడుతుంది. "అవి కట్టుడు పళ్ళేగా! షుగర్ జాస్తి అయినందువల్ల ఆవిడ సొంత పళ్ళన్నీ ఎప్పుడో రాలిపోయాయి! "ఎట్లాగూ! ఆసి దీని శిగదరగా! అని మా అత్తగారు ఆశ్చర్యపోతుంటే సరళ నవ్వుతో మీరు తరగడానికి ఆవిడికి సొంత శిగలేదుగా! శిరోజాలన్నీ రాలిపోయాయి. రాగి చెంబులా వుంటుంది ఆవిడ తలమీద విగ్గు తీసేస్తే! అన్నది" హవ్వా! నిజంగానా! దానికి మనవలు పుట్టినా దాని తలమీద వెంట్రుక ఒక్కటి కూడా నరవలేదే అని అనుకున్నా! అంతా అరువు సరుకేనా! ఈ లక్షణానికి కంటి జోడువేసుకోనంటుందా! ఎంత మంది చిన్న పిల్లలు వేసుకోవడం లేదూ? ఈ సారి మనింటికి రానీ, ముఖంవాచేట్లు చీవాట్లు పెడతాను! అంటూ ప్రసాదం కాస్త నాకూ, సరళకూ యిచ్చి మిగతా ప్రసాదం కొడుక్కీ, మనవడికి వుంచుతానని చెప్పి వంటింటి వేపు వెళ్ళారు!

పది రోజుల తరువాత మా అత్తగారు తిరుపతివెళ్ళిన సమయంలో అనుకోకుండా పంకజం మా యింటి ముందు ఆటోలో దిగింది! ఆ సమయంలో మా అత్తగారు యింట్లో లేనందుకు పంకజం బ్రతికి పోయిందనుకున్నా! పంకజం ఆటో దిగి లోపలికి వస్తూనే వెనకాలే మా పక్కయింటి పార్వతమ్మ గూడా అప్పుడే పని మీద నన్ను చూట్టానికి వచ్చింది. పంకజం పార్వతమ్మను దూరం నుంచే చూసి "ఓహో జానకమ్మగారా! రండి రండి! నేనూ మీరు ఒకేసారి వచ్చాం! మీ వారు బాగున్నారా! అని అడిగింది పంకజం. నా గుండె గతుక్కుమన్నది! పార్వతమ్మ భర్తపోయి చాలాఏండ్లయింది. పార్వతమ్మకు బ్రహ్మాచెముడు! పంకజం మాటలు వినిపించక లేదు పార్వతమ్మకు! బ్రతికిపోయాము! భోజనాలా! అప్పుడే ఎక్కడ! యింకా వంటేకాలేదు" అన్నది పంకజం ఏ మడిగిందో వినిపించని పార్వతమ్మ! ఆ వచ్చింది జానకమ్మ కాదు పార్వతమ్మ అని నేను అంటే పంకజం అఫెండ్ అవుతుంది. తనకి చూపు సరిగాలేదని ఎవరైనా అన్నా, నవ్వినా, చచ్చేంత కోపంలోనూ ఉక్రోషంతోనూ ఏడవడం మొదలెడుతుంది! తనను

కావాలని అందరూ అవమానిస్తున్నట్టు! ఆయిద్దరు అంధా బెహరా మధ్య యిరుక్కున్న నేను సైలెంట్‌గా వుంటం చూసి పంకజం నా దగ్గరగా వచ్చి నవ్వాపుకుంటూ "ఈవిడికి చెముడా! నేనేదో అడిగితే తనేదో చెప్తోంది! అన్నది! నాకు నవ్వాలో ఏడవాలో తెలీలేదు! ఆవిడ చెముడు సంగతి అలా వుంచు నీకండ్ల సంగతి ఏమిటి? ఆవిడ జావకమ్మగాదు పార్వతమ్మ! అని అందామని నోటి దాకావచ్చి పంకజం 'టెంపర్మెంట్' తెలిసిన నేను "అంతే అనుకుంటాను' అని నసిగాను. విరగబడి నవ్వుతున్న పంకజాన్ని చూసి జాలిపడుతూ! ఆసలే పంకజానికి 'హెవీ' షుగరూ, బ్లెడ్ ప్రెషర్ రెండూ వున్నాయి. దానివల్లే కంటి చూపూ బాగా దెబ్బతిని ఎదుటి మనిషి ఎవరిని సరిగ్గా గుర్తు పట్టలేని స్థితి కొచ్చింది.

పంకజానికి చూపు సరిగ్గా లేదని ఎవరూ బయటికి అవరు! పంకజం అగాయిత్యం మనిషి! దెబ్బలాటకొస్తుందని భయం! అంతవరకూ అంతా వింటున్న మా పనిమనిషి వూరుకోకుండా "అదేంటి పంకజమ్మగారూ! ఆమె పేరు జావకమ్మగాదే! పార్వతమ్మండీ! అన్నది! చట్టున తన పొరపాటు గ్రహించిన పంకజం మొండి వాదనకు దిగింది! "ఏమిటే నాకేం తెలియదనుకున్నావా! నాకేం కండ్లు లేవనుకున్నావా! నువ్వు చెప్పి నేను తెలుసుకోడానికి! ఆవిడ అసలు పేరు జావకమ్మేనని చెప్పారెవరో! తరువాత పేరు మార్చుకుందేమో! కదండీ! అంటూ పార్వతమ్మ వైపు తిరిగి అడిగింది! అన్యాయంగా తనకిరెండో పేరు పెట్టిన పంకజం ఏం మాట్లాడిందో గూడా వినిపించని చెవిటి పార్వతమ్మ "అంతేగదు పంకజమ్మా! ఎవరికైనా వస్తాయి కష్టాలు" అన్నది. పార్వతమ్మ జవాబు విన్నపనిమనిషి విరగబడి నవ్వుతూ "చచ్చాం పొండి! అమ్మగారూ పనైపోయింది నే నొస్తా" అంటూ నవ్వుకుంటూ పరుగెత్తింది! పార్వతమ్మ వచ్చిపని నన్ను అయిదు వందలు చేబదులు అడగడానికి! యిస్తూనే పార్వతమ్మ వెళ్ళొస్తా పంకజమ్మా, అంటూ చేయి వూపింది! "చెవిటి మేళం" అని నవ్వుకుంది పంకజం!




పార్వతమ్మ అటు వెళ్తూనే మా ఆడబడుచు స్నేహితురాలు పద్మావతి వచ్చింది! పద్మావతికి కండ్లూ చెవులూ రెండూ దెబ్బతిన్నాయి. రెండు కండ్లలో కేటరాక్ట్ ముదిరి ఆపరేషన్ అంటే భయపడే పద్మావతి అలాగే వదిలేసినందువల్ల ఎదుటి మనిషి మసగ్గా కనబడుతుందేగాని ఫలానా అని గుర్తు పట్టలేదు! యిక వాళ్ళ యింట్లో పద్మావతి మొదలు అందరికీ చెముడే! చెవిటి కుటుంబం! అంటారందరూ! పద్మావతి లోపలి కొస్తూనే రా పద్మావతీ! యీ భానమ్మ యింతకాలానికి జ్ఞాపకం వచ్చిందిలేవే మా ఆడబడుచు వచ్చిందని తెలిసి వచ్చావా! అంటూ పద్మావతి చేయి పట్టుకుని యిద్దరం వచ్చి పంకజానికి ఎదురుగ్గా వున్న సోఫాలో కూర్చున్నాం. "అన్నట్లు మీ ఆడబడుచు వచ్చిందని విన్నాను! మా ఆడబడుచుని చూట్టానికే వచ్చావనుకున్నాను. ఎంతైనా మీరిద్దరూ స్నేహితురాండ్లు" "అబ్బే అందుకని కాదు! యింట్లో వన్లతో సరిపోతోంది! నలుగురు కాలేజీకి వెళ్ళే మనవలూ జబ్బుగా వుండే అత్తగారూ, చెప్పాలా! అన్నట్లు రంగ ఎప్పుడొచ్చిందీ! "నిన్ననే మా అత్తగారూ, ఆడబడుచూ, ఈ రోజే తిరుపతి వెళ్ళారు స్వామి దర్శనం చేసుకొస్తామని! మా ఆడబడుచు చెల్లెలు సీత కూడా వచ్చింది! "ఓహో అయితే

సుఖమయ దాంపత్య జీవితం కొరకేనా మీ చింత?

పరువాలను పరుగెత్తించే ప్రక్రియలో No-1

ఫిజికెమ్స్ ఒజోమెన్ క్యాప్సుల్స్



ఉన్నవి మీ చెంత.

★ పుష్టికర యవ్వన శక్తి
★ నూతన ఉత్సాహమునకు
★ ప్రతిరోజు 2 క్యాప్సుల్స్ పాలతో సేవించండి.
★ అన్ని మందుల షాపులలో లభించును

4 క్యాప్సుల్స్ గల 2 ఖాళీ ఫాయిల్స్ పంపినవారికి ఒక పర్సు ఉచితం

మరిన్ని వివరాల కోసం పోస్టుకార్డు వ్రాయండి.
ఫిజికెమ్ లేబరేటరీస్
పి. బి. నెం : 84 విజయవాడ - 520 001.


రెండు హృదయాలను కలిపే అద్భుత శక్తి దాయని - సుఖమయ ఆనంద ప్రదాయిని

ఆ ఎదురుగ్గా కూర్చుంది సీతేనా! ఏమమ్మా 'నే గుర్తున్నానా! అంటూ పంకజాన్ని చూసి పలు కరించింది పద్మావతి! పంకజం పడీపడీనవ్వుతూ నేను సీతమ్మను కాను పక్కింటి పంకజాన్ని అన్నది పంకజం నవ్వాపుకుంటూ! "ఓహో పంకజమా! అన్నట్టు నీ కండ్లు ఆపరేషన్ చేయించుకోబోతు న్నావని విన్నానే! చేయించుకున్నావా! "నాకెందుకూ ఆపరేషన్! కావాలంటే నువ్వే చేయించుకో మరీ అధ్వాన్నంగా వుంది నీ చూపు! అన్నది పంకజం రుసరుసలాడుతూ! పంకజం మాటలు సరిగ్గా విని పించి వుంటే ఎలా వుండేదో! "ఆదే నేమా అనుకున్నా, నీకు షుగర్ ఎక్కువ వుంటం వల్ల గూడా నీ కండ్లు దెబ్బతిని వుండచ్చు. త్వరగా ఆపరేషన్ చేయించుకో! అన్నది పద్మావతి!

నాకు గాభరా పట్టుకుంది! ఈ అంధా, బెహరా,ల మధ్య నుంచి ఎలా బయట పడ్డమా అనే ఖంగారు మొదలయింది! వాళ్ళని బలవంతంగా పంపించ డానికి వీల్లేదు. వాళ్ళను చూస్తే వెంటనే వెళ్ళేట్లు కనిపించలేదు. వాళ్ళు మాట్లాడకుండా వుంటా నికి, ఒకే మార్గం అనుకుని 'టీ.వీ ఆన్' చేశాను! ఏవో పాటలు తెలుగు పిక్చర్లోవి వేస్తున్నారు! పంక జానికి టీ.వీ. చూట్టం అంటే ప్రాణం. టీ.వీ.కి దగ్గరగా వెళ్ళి కండ్లు చికిలించుకుని టీ.వీ.లోకి కండ్లు దూర్చి చూట్టం మొదలెట్టింది! నవ్వొచ్చి ఆపుకొన్నా!

పద్మావతి కాస్త దూరంగా కూర్చుని హీరోతో పాడుతూ గెంతున్న హీరోయిన్‌ని చూసి ఆ టీ.వీ.లో పాడుతూ గెంతేది సావిత్రి కదూ! అన్నది "సావిత్రి చచ్చిపోయి చాలా కాలం అయింది! నీదో గుడ్డి మేళం! "ఆ గెంతుతున్నది వాణిశ్రీలా వుంది" అన్నది పంకజం కండ్లు యింకా చికిలించుకుని టీ.వీ. లోకి చూస్తూ! నాకు నవ్వొచ్చింది. వాళ్ళిద్దరూ కాదు ఆ గెంతుతున్నది గౌతమి అని నేనంటే పంకజం 'అఫెండ్' అవడమేకాక నాకు కండ్లులేవనుకున్నావా అని వాదనకు దిగుతుంది. అయినా వుండబట్టలేక ఆ హీరోయిన్ గౌతమి అన్నాను! పంకజం 'డిఫీట్' ఒప్పుకోలేదు! "ఆదే నేనూ అనుకొన్నా!" వాణిశ్రీ ముఖం గౌతమి ముఖం ఒకలాగేవుంటాయిలే! అయినా ఆ గ్రూపుడాన్సుల్లో దూరంగా హీరోయిన్ ఎగుర్తుంటే గుర్తుపట్టడం కష్టంగానేవుంది! "అయినా మన కండ్లు బాగా లేక చూపు దెబ్బతిన్నది గదా! వాళ్ళ నంటం ఎందుకులే! అన్నది పద్మావతి. పంకజానికి చర్రున కోపం వచ్చింది! "ఎవరి కండ్లు బాగాలే వంటావ్! నా కండ్లూ, చూపూ బాగానేవున్నాయి! ముందు నీ కండ్లు డాక్టరుకు చూపించుకో! అన్నది పంకజం కోపంగా! "డాక్టరుకు చూపించాను కనుకనే అంటున్నాను నీ కండ్లు చూసిన డాక్టరే నాకండ్లూ చూశాడు! నీకు ఎక్కువ షుగరు న్నందువల్లే నీ కండ్లు బాగా దెబ్బతిన్నాయన్నాడు!

"ఏమిటీ! నాకు షుగరుందన్నాడా! పైగా నా కండ్లు దెబ్బతిన్నాయన్నాడా! అంటాడంటాడు! కొత్త డాక్ట రుగదూ! ఎవర్ని చూసి నేను అనుకున్నాడో! అన్నది పంకజం మండిపడుతూ! "ఎవర్నీ కాదు! నిన్నే పరీక్ష చేశానని నీ అడ్రసూ, పేరూ వివరింగా అన్నీ మాటల సందర్భంలో నీవు మాకు తెలుసునని చెప్పాం గనక చెప్పాడు! అందుకే నేను ధైర్యంగా ఆయన దగ్గర కెళ్ళి కండ్లు పరీక్ష చేయించుకు న్నాను. నా ఖర్మ ఎవ్వడో ఆపరేషన్ చేసుకోవలసింది! అన్నాడు ఆ డాక్టర్ ఆపరేషన్ అంటే భయపడి చచ్చేనాతో! "అయితే నేచూసిన కొత్త డాక్టరు వేరు! అసలు నువ్వు చెప్పే డాక్టరెవరో నాకు తెలీడం లేదే! నువ్వు చెప్పిన డాక్టరు నా కండ్లు పరీక్ష




చేయందే! యింత అబద్ధాలైతే ఎట్లా?" అన్నది తారాస్థాయిలో! "ఎవరబద్ధాలాడేది! నువ్వా నేనా! అయినా మనకున్న రోగం బయట చెప్పి నయం చేసుకోడం తప్పా! అందుకే "సంసారం గుట్టు! వ్యాధి రట్టు" అని పెద్దలన్నారు. నీకిదేం దుర్బుద్ధి రోగం దాచుకుంటానంటావ్! అంటూ పద్మావతి యెడాపెడా చీవాట్లు పెట్టింది పంకజానికి! యిద్దరూ యింటి కప్పు ఎగిరిపోయేట్లు వాగ్వాదంలోకి దిగారు. నా గుండెలో రైళ్ళు పరుగెత్తడం మొదలెట్టాయి. వాళ్ళ సంభాషణ మార్చాలో తెలియక అవస్థ పడుతున్నా సమయంలో పులిమీద పుట్రలాగా నా స్నేహితురాలు కండ్ల డాక్టర్ గారి భార్య సరళ నన్ను చూట్టానికి వచ్చింది. సరళ వస్తూనే "ఓహో మావారి యిద్దరు పేషంట్లూ యిక్కడే వున్నారే! అన్నది పంకజాన్ని, పద్మావతినీ చూసి – "పాపం యీ రెండూ ఆపరేషన్‌కు మించి పోయిన కేసులే! పంకజం గారికి 'హై' షుగరువల్ల కండ్లు బాగా దెబ్బతిన్నాయన్నారు" అని సరళ చెప్తూండగానే వచ్చింది కండ్ల డాక్టర్ భార్య అని తెలీగానే పంకజం అమాంతం సరళమీద విరుచుకు పడ్డది! "అవునూ నా కండ్లెలా వుంటే నీ కెందుకూ మీ ఆయన కెందుకంట! నాకు లేని రోగాలున్నాయని చెప్పడంకంటే వేరే పన్లేదా మీ ఆయనకి! నాకు షుగరుందా! నా కండ్లు బాగాలేవా! అసలు మీ ఆయనకండ్ల డాక్టరేనా! ఎవర్నో చూసి నేనని చెప్పడం తప్పుగదా! రా! మీ ఆయన్నే అడుగుతాను" అంటూ సరళ అనుకుని పక్కనేవున్న పద్మావతి చెయ్యి పట్టుకుని లాగింది. ఆవేశంతో ఒళ్ళు తెలీని పంకజం! నాకు భయం వేసింది. పంకజానికి బ్లెడ్ ప్రెషర్ ఎక్కువై వుంటుందని గ్రహించిన నేను పంకజాన్ని ఆపబోతూండగా మైకం వచ్చినట్లు తూలుతూ కిందపడబోయింది పంకజం! నేనూ, సరళా పట్టుకుని వెంటనే డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళాం!

పంకజానికి షుగర్ నాలుగు వందలకు పైగా 'షూట్'యిందనీ, బ్లెడ్ ప్రెషర్ కూడా చాలా 'హై'గా వుందనీ 'కోమా' స్టేజ్‌కి వచ్చే ప్రమాదం వుందనీ తక్షణం హాస్పిటల్‌లో అడ్మిట్ చేయాలనీ, చెప్పి తన కార్లోనే ఎదురుగా వున్న హాస్పిటల్‌కు తీసుకెళ్ళి 'అడ్మిట్' చేయించాడు!

సరళ భర్తని తిట్టినందుకే పంకజానికీగతి పట్టిందన్నది పద్మావతి! "ఛాఛా కాదు, పాపం తనకున్న జబ్బు బయట చెప్పడం యిష్టంలేక దాచిపెట్టి, దాచిపెట్టి, ఈ స్థితికి తెచ్చుకున్నది."

"నేనూ చూస్తున్నాను! కొందరికిలా దాచిపెట్టే జబ్బుంది! సిగ్గుతోనో లేక అవమానం అనో ఏంటో మరి! వాళ్ళను పరీక్షచేసి వాళ్ళకి ఫలానా జబ్బులున్నాయని చెప్పినా ఒప్పుకోరుట. మా అన్నయ్య కూడా డాక్టరేగా! చెప్తుంటాడు? అసలు వాళ్ళకున్న జబ్బు కంటే అది దాచిపెట్టడమే పెద్ద జబ్బు " అన్నది సరళ! పంకజం హాస్పిటల్లో వుందని తెలిసి కొడుకులు హడావిడిగా వచ్చారు తల్లిని చూట్టానికి! జరిగిందంతా విని "నోరు కాయదండీ" మొన్న ఈ మధ్య నాలుగయిదు పెండ్లిండ్లకెళ్ళి తన యిష్టం వచ్చినవన్నీ 'స్వీట్స్' తెగతినేసింది! మేము ఆమెకి పత్యంగా భోజనం పెడతామని కొడుకులూ, కోడళ్ళూ నన్ను బాగా చూసుకోడం లేదనినేరేగా వుంటూ వుంది! ఏం చెయ్యాం చెప్పండి!

"పాపం యింతటితోనైనా పంకజంగారు ఆరోగ్యం గురించి జాగ్రత్తగా వుంటే మంచిది కొడుకులు వచ్చారుగా, ఇక మనం పోదాం రండి. షుగర్ కంట్రోల్ చేయడానికి యింజక్షన్లు యిస్తున్నాడు డాక్టర్! రేపటికి కొంత తగ్గచ్చు. అంటూ సరళ బయల్దేరింది భర్తతో! నన్నూ వాళ్ళ కార్లోనే యింట్లోదించారు. యింటి కొచ్చి తలనొప్పిగా వుంటే కాస్త కాఫీ తాగి టీ.వీ. ఆన్ చేశాను సరిగ్గా టీ.వీ.లోనూ యిద్దరు చెవిటి వాళ్ళు, యిద్దరు గుడ్డివాళ్ళకు వాళ్ళు వెళ్ళాల్సిన దారి చెప్తూండే కామిడీ సీను వేశారు! తక్షణం టీ.వీ. ఆఫ్ చేసి రేడియో 'ఆన్' చేశాను.